## Blood Donation Camp

The NSS unit of **Usha Rama College of Engineering and Technology** organized a **Blood Donation Camp** in association with *Ravi American Cancer Care, Vijayawada*.

The camp received overwhelming support from students and faculty, reflecting their commitment towards social responsibility and humanitarian values. A total of **106 units of blood** were collected during the camp.

The event was a great success owing to the active participation of NSS volunteers, the guidance of faculty members, and the cooperation of medical officers from Ravi American Cancer Care.

The NSS unit thanked all the donors and contributors for their noble service, which will help save many lives.

### ఉషారామ లో విజయవంతమైన రక్తదాన మహోత్సవం

రక్తదానం చేసిన 106 గురు విద్యార్థులు

రక్తదానంలో నిరంతరం భాగస్వాములు కావాలి:శ్రీహరిబాబు




**ఉంగుటూరు, ఉదయతార :** విజయవాడ అమెరికన్ బ్లడ్ క్యాన్సర్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ రక్తదాన మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా రక్తదాన దాత కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.వి.కె.ఎస్.వి. ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ రక్తదానం ఒక గొప్ప సేవ అని, విద్యార్థుల్లో పెరుగుతున్న చైతన్యం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి శ్రీహరి బాబు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని, ఇలాంటి సేవా కార్యక్రమాలలో విద్యార్థులు నిరంతరం భాగస్వాములు కావాలని సూచించారు. ఈ మహోత్సవంలో మొత్తం 106 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.కార్యక్రమానికి వైద్యాధికారి డా. మురళీ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.వి.కె.ఎస్.వి. ప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వి.శ్రీహరి బాబు తదితరులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి




రక్తదానం చేస్తున్న విద్యార్థులు

### రక్తదానానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**ఉంగుటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి) :** రక్తదానం ప్రాణదానంతో సమానమని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. విజయవాడ అమెరికన్ బ్లడ్ క్యాన్సర్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రిన్సిపాల్ ప్రసాద్ ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు నిరంతరం భాగస్వాములు కావాలని సూచించారు. ఈ శిబిరంలో 106 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. వైద్యాధికారి డాక్టర్ మురళీ మోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరి బాబు, ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**తెలప్రోలు (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే:** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఈ విషయంలో రక్తదాతలు ముందుకు రావాలని ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీహరి బాబు అన్నారు. ఉంగుటూరు మండలం తెలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు శ్రీహరిబాబు వివరించారు. శిబిరంలో 106 మంది రక్తదానం చేశారు. విజయవాడ అమెరికన్ బ్లడ్ క్యాన్సర్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి డా. మురళీమోహన్, ప్రిన్సిపల్ డా. జీవీకేఎస్‌వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు










